వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం 22 ఆగష్టు 2023

## మెదక్ జిల్లా మద్యం దుకాణాల టెండర్ లక్కీడ్రా నిర్వహించిన కలెక్టర్ రాజర్షి షా

మెదక్, జిల్లా 21ఆగస్టు , 2023 వాయిస్ టుడే ప్రతినిధి : నూతన మద్యం పాలసీ 2023-2025 సంవత్సరాల కాలపరిమితితో కూడిన లైసెన్సుల జారీ కోసం సోమవారం మెదక్ జిల్లా జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వరా గార్డెన్ లో లాటరీ పద్ధతిలో మద్యం దుకాణాల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమక్షంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 49 మద్యం షాపులకు గాను మొత్తం 1905 దరఖాస్తులు దాఖలయ్యాయి. అందులో 307 మహిళలు దరఖాస్తు చేసిన విషయ విదితమే. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని వేదిక పైకి ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియను ఆద్యంతం ఫొటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి వైన్ షాపులు కేటాయించబడిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణ 1/6 వంతు కట్టిన వారికి కన్ఫర్మేషన్ లెటర్లు వెంటనే అందజేశారు. మంగళవారం లోగా 1/6 వంతు డబ్బులు కట్టిన వారికి కాంఫర్మేషన్ లెటర్లు అందజేస్తామన్నారు. నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా ఆడిటోరియం వేదిక వద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు. సూపరింటెండెంట్ రజాక్ , ఆబ్కారీ అధికారులు, ఇతర అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా ముగిసింది.



## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా**

**- ప్రజల నుండి వినతుల స్వీకరణ...**

గ్రేటర్ వరంగల్ బ్యూరో, ఆగస్టు 21 (వాయిస్ టుడే ప్రతినిధి) ప్రజా సమస్యలను త్వరితగతినపరిష్కరించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హల్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుండి వినతులను స్వీకరించి కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించి, మరికొన్ని సమస్యల పరిష్కార్థం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఆయా వినతులు నిర్దేశిత గడువులోగా పరిష్కరించి జవాబుదారిగా నిలవాలని అధికారులకు సూచించారు. అనంతరం అన్ని శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో ఇటీవల వరదల నేపథ్యంలో అధికారులందరు సమష్టిగా కృషి చేయడంపై అభినందిస్తూ ఇదే స్ఫూర్తిని కోననసాగించాలన్నారు. గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా పారిశుధ్యం మరింత మెరుగ్గా జరిగేందుకు ప్రతిరోజు ఉప కమిషనర్ లు, సీఎం.హెచ్.ఓ. క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. నాలల పూడికతీత ప్రణాళిక బద్ధంగా, సమర్ధవంతంగా చేయడం వల్ల ఇటీవల వరదలకు నీరు ఆగకుండా సాఫీగా వెళ్లాయని, దీనిని కొనసాగించి ఇంకను నాలల్లో పేరుకుపోయి ఉన్న డెబ్రిస్, వ్యర్థాలను తొలగించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా డెంగ్యూ మలేరియా , సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు తీసుకొంటూ మలేరియా విభాగం ద్వారా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించదాంతో పాటు ప్రజల అవగాహన కల్పించాలని అన్నారు. ఈనెల 26 తేదీన రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్లో 50 వేల మొక్కలను నాటుటకు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో చేపడుతున్న నాలల విస్తరణ, అనధికార నిర్మాణాల తొలగింపు పనులలో వేగం పెంచి వారం రోజుల్లోగా పూర్తి చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులు ఆదేశించారు. ఇటీవల అనాధల సర్వే విజయవంతంగా పూర్తి చేశారని, గృహలక్ష్మి సర్వే కూడా త్వరగా పూర్తి చేయాలి అన్నారు. ప్రభుత్వం నుండి ఏ కార్యక్రమం వచ్చిన నిర్లక్ష్యాన్ని వీడి, అందరూ ఐక్యతతో సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనీసుర్ రషీద్, ఆర్.ఎఫ్.ఓ. పాపయ్య, ఎస్.ఈ. కృష్ణారెడ్డి, సి.ఎం.హెచ్.ఓ.డా. రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, సెక్రటరీ విజయ లక్ష్మి, బయాలజీస్ట్ మాధవ రెడ్డి, డి.ఎఫ్.ఓ. శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, కృష్ణ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ం

## నేడు జరిగే గద్దర్, జహీర్ అలీ ఖాన్‌ల సంస్మరణ సభను జయప్రదం చేయండి



సూర్యాపేట: ఆగస్టు21 (వాయిస్ టుడే ప్రతినిధి) ఈనెల 22వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరిగే ప్రజా గాయకులు గద్దర్, జహీర్ అలీ ఖాన్ ల సంస్మరణ సభను జయప్రదం చేయాలని గద్దర్,జహీర్ అలీ ఖాన్ స్మారక కమిటీ అధ్యక్షుడు నారబోయిన వెంకట్ యాదవ్అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోనితెలంగాణ తల్లి విగ్రహం వద్దగద్దర్,జహీర్ అలీ ఖాన్సంస్మరణ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ గద్దర్,జహీర్ అలీ ఖాన్ స్మారక సభకు ప్రజలు,ప్రజాసంఘాలు,పార్టీ లు,మేధావులు,విద్యార్థి సంఘాలు,కవులు, కళాకారులు అందరూ పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వివిధ పార్టీల,ప్రజాసంఘాల నాయకులురేపాక లింగయ్య,మండారి డేవిడ్, చామకూరీ నర్సయ్య,%ంఎ% అబ్దుల్ కరీం, బుద్దా సత్యనారాయణ,ఆవుల నాగరాజు, నాగయ్య,భాను ప్రసాదు,మాంద్ర మల్లయ్య,మట్టపల్లి సైదులు ,రమా శంకర్,పేర్ల నాగయ్య,దాసరి రాములు,అనంతుల మధు, కోట గోపి,వాసు,గోపీనాథ్,బందన్ నాయక్,వీర బాబు,పుల్లురు సింహాద్రి, భరత్, తది తరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారం చేసిన కొల్లు



కోదాడ, ఆగస్టు 21(వాయిస్ టుడే ప్రతినిధి ) హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో సోమవారం ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు టీటీడీపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని శాలువా, బొకేలతో ఘనంగా సన్మానించారు. జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ రైతులకు అండగా నిలబడి వారి సమస్యల పరిష్కారంలో తెలుగు రైతు సంఘం మొదటి స్థానంలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కోదాడ ఇంచార్జి ఓరుగంటి ప్రభాకర్, చిలుకూరు మండల అధ్యక్షులు సాతులూరి గురవయ్య, శ్రీమన్నారాయణ, నరసింహారావు సజా రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కెసిఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటా

### మరోమారు సేవ చేసి తూర్పు ప్రజల రుణం తీర్చుకుంటా..

### ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



వరంగల్ జిల్లా బ్యూరో : సియం కెసిఆర్ సోమవారం నాడు ప్రకటించిన ఏమ్మెల్యే ల లిస్ట్ లో తనకు మరోమారు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి కే.టీఆర్ కి ఏమ్మెల్యే నన్నపు నేని నరేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇన్ని రోజులు తనకు అన్ని విదాలు గా సహకరించిన మంత్రులు, నియోజకవర్గ నాయకులకు, చైర్మన్లు, మేయర్, ఇతర ప్రజా ప్రతినిదులు, కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు,కార్యకర్తలకు ఈ సందర్బంగా అయన కృతజ్ఞతలు తెలిపారు. ఒక సామాన్యుడైన తనకు రెండు సార్లు అర్బన్ అద్యక్షుడిగా,మేయర్ గా, రెండుసార్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన కేసీఆర్ కి జన్మతా రుణపడి ఉంటానని అయన అన్నారు. వరంగల్ తూర్పు ప్రజల అభివృద్ధికి కృషిచేస్తున్నా కరోనా తో కొంత సమయం పోయినా గొప్ప గొప్ప కార్యక్రమాలు,అభివృద్ధి చేపట్టుకుంటున్నామని మరోమారు ప్రజల ఆశీర్వాదంతో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుంచుతానని తనాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని మళ్ళీ అధికారం తో తూర్పులో గులాబీ జెండా ఎగురవేద్దామని అన్నారు. కార్యకర్తలే బి ఆర్ ఎస్ పార్టీకి బలం వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని .అందరం సమిష్టిగా పనిచేసి విజయం సాదిద్దామని అన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా మద్యం దుకాణాల కేటాయింపుల డ్రా ప్రక్రియ...!



వరంగల్ క్రైం బ్యూరో, ఆగస్టు 21 (వాయిస్ టుడే ప్రతినిధి) జిల్లాలో సోమవారం ఉర్సు గుట్ట వద్ద గల నాని గార్డెన్ లో మద్యం దుకాణాలకి నిర్వహించిన డ్రా ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ 2023-2025 సంవత్సరానికి గాను జిల్లాలోనీ పరకాల, వర్ధన్నపేట, నర్సంపేట స్టేషన్ల పరిధిలో మొత్తం దరఖాస్తులు 2,938 దరఖాస్తులు వచ్చాయాని.. ఆయా దరఖాస్తుల నుండి 63 మందిని.. 63 షాపులకు లాటరీ ద్వారా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ దరఖాస్తుల ద్వారా రూ.58 కోట్ల 76 లక్షల ఆదాయం ప్రభుత్వ ఖజానాకి జమ చేయడం జరిగిందని అన్నారు. ఈ ప్రక్రియ అంతా ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ అన్నారు. డ్రా ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలీస్, అగ్నిమాపక మరియు వైద్య శాఖ అధికారులు ఎంతగానో తోడ్పాటు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి అంజన్ రావు , ఆర్.లక్ష్మ నాయక్, జిల్లా మద్యపాన నిషేధ, ఎక్సైజ్ అధికారి, అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ఆరూరి



వర్ధన్న పేట : ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితాలో వరుసగా మూడవసారి బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపికైన సందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## వరంగల్ తూర్పులో ఎమ్మెల్యే ప్రవాస కార్యక్రమం




వరంగల్ (వాయిస్ టుడే ) వరంగల్ తూర్పు నియోజకవర్గనికి సంబంధించి ఏమ్మెల్యే ప్రవాస కార్యక్రమాల్లో భాగంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంపు కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించిన తూర్పు నియోజకవర్గ డివిజన్ నాయకుల, కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉత్తరప్రదేశ్ బరేలి కంటోన్మెంట్ శాసనసభ్యులు సంజీవ్ అగర్వాల్ హాజరై నారు.ఈ కార్యక్రమంలో రాబోయే ఎన్నికల దృష్ట తీసుకోవలిసిన కార్యక్రమలు, చేయవలిసిన పనులు సంస్థగత విషయాలు చర్చించడం జరిగింది. కార్యక్రమం లో వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కొండేటి శ్రీధర్,కుసుమ సతీష్ గంట రవికుమార్ వన్నాల వెంకటరమణ, పొట్టి శ్రీనివాస్ గుప్తా,సముద్రాల పరమేశ్వర్, బకం హరిశంకర్,పదాతి కారులు అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## సీఎం కేసీఆర్ ని కలిసిన ఎమ్మెల్యే చల్లా



పరకాల (వాయిస్ టుడే) ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని మూడోసారి బిఆర్ఎస్ పరకాల నియోజకవర్గం అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా సోమవారం సీఎం కేసీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు రానున్న ఎన్నికల్లో తన భారీ మెజారిటీతో గెలిచి నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని సేవలు చేస్తానని నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలిచేందుకు కృషి చేస్తానని సీఎం కేసీఆర్ కు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలియజేశారు అనంతరం సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి అభినందనలు తెలియజేశారు.

## నూతన కార్యాలయంలో కొలువుదీరిన ఎస్పీ

**గ్రీవెన్స్‌లో పిర్యాదులు స్వీకరణ.. ఎస్పీకి శుభాకాంక్షల వెల్లువ**



సూర్యాపేట, ఆగస్టు 21(వాయిస్ టుడే ప్రతినిధి): జిల్లా పోలీసు నూతన కార్యాలయం లో ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ కొలువుదీరారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డిఎస్పీలు నాగభూషణం, రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు రాజేష్, మహేష్, సిఐలు రాజశేఖర్, అశోక్ రెడ్డి, మురారి, రామలింగ రెడ్డి, రాఘవులు, రాము, రామకృష్ణా రెడ్డి, నాగార్జున, ఆర్ఎస్ఐ లు సాయిరాం, అశోక్, సురేష్, అన్వర్, రాజశేఖర్, మహేష్ లు శుభాకాంక్షలు తెలిపారు.

### నూతన కార్యాలయం నందు అదనపు ఎస్పీకి బాధ్యతలు

రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభమైన జిల్లా పోలీసు కార్యాలయం నందు ఈరోజు అదనపు ఎస్పీ నాగేశ్వరరావు కు ఎస్పీ బాధ్యతలు అప్పగించారు. అనంతరం నూతన కార్యాలయం నందు అధికారులతో ఎస్పీ సమావేశం నిర్వహించారు. అన్ని హంగులతో అత్యాధునిక కార్యాలయం ప్రారంభించుకున్న సందర్భంగా అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన బందోబస్తు ప్రశాంతంగా ముగిసినందున అభినందించారు. ఈ సమావేశం లో సుహాసిని రాజేంద్ర ప్రసాద్ గారు సమాజ సేవలో తన అనుభవాన్ని సిబ్బందితో పంచుకున్నారు.

### పోలీస్ గ్రీవెన్స్ డే కు 8 పిర్యాదులు

నూతన కార్యాలయంలో బాధితుల నుండి ఎస్పీ పిర్యాదులు స్వీకరించి మాట్లాడారు. ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బాధితులకు భరోసా కల్పించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఫోన్లో ఆదేశించారు. నవ మాసాలు మోసి, కని, పెంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ వారసులపై ఉంటుందని, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల పోషణను విస్మరించిన, వారిని నిరాదరణకు గురి చేసిన తల్లిదండ్రుల, సీనియర్ సిటిజన్ సంరక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ప్రజల ఆశీర్వాదమే మళ్లీ టికెట్ ఇప్పించింది

**జన్మంతా కోదాడ నియోజకవర్గ ప్రజలకు అంకితం**

**ఆనాడైనా... ఈనాడైనా ప్రజలు చూపించిన ఆదరణ.. అభిమానమే.**

**రెండవసారి టికెట్ ఇచ్చి ఆశీర్వదించిన సీఎం కేసీఆర్ కు జీవితాంతం రుణపడి ఉంటా**

**కోదాడ నియోజకవర్గ ప్రజలకు నాకు ఉన్న బంధం పేగు బంధం కన్నా గొప్పది**

**ఎమ్మెల్యేగా ఐదేళ్లు నేను పడ్డ శ్రమకు ప్రజల అండతో సీఎం కేసీఆర్ ఆశీర్వదించారు.**

**భారీ మెజారిటీతో గెలిపించి సీఎం కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలి: ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



కోదాడ, ఆగస్టు 21(వాయిస్ టుడే ప్రతినిధి) కోదాడ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలే మళ్లీ తనకు ఎమ్మెల్యేగా టికెట్ రావడానికి కారణమయ్యాయని కోదాడ అభివృద్ధి ప్రధాత, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన తొలి జాబితాలో కోదాడ నియోజకవర్గానికి తిరిగి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు టికెట్టు ఖరారు చేసారు. ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే ఆనాడైనా... ఈనాడైనా ప్రజలు చూపించిన ఆదరణ.. అభిమానమే నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిందని, మరోసారి బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చి విజయదుంబికా ఎగరడానికి మీ అభిమానం ఎల్లప్పుడూ ఇలానే ఉండాలని అని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు జన్మజన్మల కృతజ్ఞతుడై ఉంటాన్నారు. కోదాడ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని మళ్లీ కల్పించినందుకు ఆయన ఆనందభాష్పాలతో సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కోదాడ నియోజకవర్గ ప్రజలకు తన జీవితాన్ని అంకితం చేస్తున్నానన్నారు. నియోజకవర్గ ప్రజలతో తనకున్న బంధం పేగు బంధం కన్నా గొప్పది అన్నారు. రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో తనని గెలిపించి సీఎం కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కోదాడ నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటారని తెలిపారు. కాగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ టికెట్ ఖరారు కావడం పట్ల కోదాడ నియోజకవర్గ ప్రజల్లో ఆనందోత్సవాలు వ్యక్తం అవుతున్నాయి. పెద్ద ఎత్తున నియోజకవర్గం వ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి..